మనం

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, జనగాం,మహబూబాబాద్

గురువారం | 07 ఆగష్టు | 2025 | పేజీలు - 19

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



చెన్నారావుపేట, మనం న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ కొత్త పెల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నల్లా శ్రీవాణి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్, టైపిస్ట్ రజిత, పంచాయతీ కార్యదర్శి నిట్టు, లీలాలు ఉన్నారు.

## ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు



చెన్నారావుపేట, మనం న్యూస్ : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, తూటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్లు అనుముల కుమారస్వామి, మాజి సర్పంచ్ కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, మాజీ జెడ్పీ కో అప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, కొండవీటి ప్రదీప్, ఎంఎ గఫ్ఫార్, అమ్మ రాజేష్, గొడిశాల సురేందర్, ఎడ్ల మల్లయ్య, ముఖ్య కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ సీసీ ఎల్ కార్యకలాపాలపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ కావ్య

వరంగల్ ఆగష్టు 6 (మనం న్యూస్) : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీపై (ఎస్ సీసీ ఎల్ )కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరిగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతవవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య



కోరారు.

## వాచ్మెన్ ఉద్యోగ నియామకంలో డుబుల్ గేమ్

- ❖ సవంత్సరంగా పనిచేసా.. గ్రాజ్ వేటెడ్ పూర్తి చేసిన చిన్న పెల్లి రాజు
- ❖ నాకు ఉద్యోగం ఉంటే నా కుటుంబానికి భరోసాగా ఉంటుంది

వర్ధన్నపేట , ఆగస్టు 06, మనం ప్రతినిధి : మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల ఐనవోలు లో వాచ్మెన్ ఉద్యోగానికి కాళీ ఏర్పడగా ఆ ఉద్యోగంలో తాత్కాలికంగా పనిచేశానని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్న పెల్లి రాజు తన ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి పాఠశాలలకు అందుబాటులో ఉండుకుంటూ తాత్కాలికంగా వాచ్మెన్ గా ఉద్యోగం చేస్తూ ప్రిన్సిపాల్ కు అన్నివేళలా అందుబాటులో ఉండడం జరిగిందని కానీ నాకు ఈ ఉద్యోగం ఇవ్వడం కొరకు ప్రిన్సిపాల్ కొంత డబ్బులు అడగగా నేను ఇవ్వకపోవడంతో మా గ్రామానికి చెందిన వేరే వ్యక్తికి నా స్థానంలో గత 15 నుండి 20 రోజులుగా పెండింగ్లో పెట్టి రెండు రోజుల క్రితం ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా ఉ



ద్యోగంలో నియమించడం పట్ల న్యాయపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరని ఈ విషయమై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తెలియజేశానని ఆయన వెంటనే స్పందించి రిక్వెస్ట్ లెటర్ ఇచ్చారని తెలిపారు. జులై 16 వ తేదీన రాజు ఎమ్మెల్యే దరఖాస్తును ప్రిన్సిపాల్ కు అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




దుగ్గొండి ఆగస్టు 06(మనం న్యూస్) :- దుగ్గొండి మండలం బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు బిక్కాజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగు కట్టమల్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో హనుమకొండలోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీలోకి చేరిన గోపనబోయిన శ్రీనివాస్,తాత రాజేందర్ లకి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి వచ్చిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,ప్రజా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నియోజకవర్గంలో అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి అందే వరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్,ముద్దునూరు మాజీ ఎంపీటీసి బొల్లపెల్లి రాము,నల్ల రవీందర్,ద్యాగం శివాజీ,బండారి రమేష్,ప్రసాద్,గుండెకారి నర్సింగరావు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ఖానాపురం ఆగష్టు6 (మనం న్యూస్ ) : ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు బానోత్ ఈర్యా నాయక్ స్వరాజ్ ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఇంతకుముందు ఇదే గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ట్రాక్టర్ నిప్పుతో అంటించినారు. ఇది ఎవరో కావాలని వారిని టార్గెట్ చేసి ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఈర్యానాయక్ ని పరామర్శించి ఖానాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎస్ ఐ తో మాట్లాడి దీనికి బాధ్యులైన వారిని వీలైనంత తొందరలో పట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనుబోతులగడ్డ మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ పూలు నాయక్, బిఆర్ఎస్



గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు నాయక్, మాజీ కో ఆప్షన్ ఎస్.కె మస్తాన్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ ఎస్.కె నాగుల్ మీరా, శివరాత్రి కుమార్, లాలు కిస్టు ఈర్యానాయక్, డోలి నరసింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మనువాద విధానాల్లో భాగంగానే బీసీల పట్ల బిజెపి వివక్షత

## - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ ఆగష్టు 6 (మనం న్యూస్ ) : బిజెపి మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం మోకాలడ్డుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బీసీలపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల పట్ల బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరిన నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తున్నదని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఈ క్రమంలో జనాభాలో ఐదు ఆరు శాతం లేని అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి 50% పైగా ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తీరని అన్యాయాన్ని చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా చాలా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానించిన కేంద్ర ప్రభుత్వం కుంటి షాపులతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని




ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాల్లో జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాటాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్ పార్టీ నగర నాయకులు పరిమళ గోవర్ధన్ రాజు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య గణిపాక ఓదేలు హైమద్ రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

వర్ధన్నపేట, ఆగస్టు 06, మనం ప్రతినిధి : మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 91వ , జయంతి వేడుకను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధు, మాజీ ఎంపీపీ అప్పారావు,మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ సర్పంచులు సుంకరి సాంబయ్య, పెంచాల కుమార స్వామి,సీనియర్ నాయకులు సిల్వర్ కుమారస్వామి,ఎరుకొండా.వేణుగోపాల్,పట్టణ యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి



కొండేటి.శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి రహీం,డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, కొండేటి సంపత్, ఎండి రఫీ,భూక్య రామన్న,భూక్య గోరా,కొండేటి.కుమార్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి



వరంగల్ ఆగష్టు6 (మనం న్యూస్ ) : వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్ధారపు రమేష్ , నగర కార్యదర్శి మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. ఏం సిపిఐయు నగర కమిటీ ఆధ్వర్యంలో ఎం సి పి యు నాయకత్వంలో ఆగిపోయిన బస్టాండ్ నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్ధారపు రమేష్ , నగర కార్యదర్శి మాలోతు సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం 75 కోట్లతో ఐదు అంతస్తులు 32 ఫ్లాట్ ఫార్మ్ వ్యాపార సముదాయాలు మోడరన్ బస్టాండ్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుకూలంగా నిర్మించాలని నిధులను మంజూరు చేయడం జరిగింది. ఆ తర్వాత కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న బస్టాండ్ ను కూలగొట్టి రెండు సంవత్సరాలు కావస్తోంది ఇప్పటివరకు పిల్లర్ కూడా లేపని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ జిల్లాలో ఉన్న ప్రజలు రోజుకు రెండు లక్షల మంది బస్సులలో వరంగల్ కు వచ్చి వారి అవసరాలను తీర్చుకొని మళ్ళీ వాళ్ళ గమ్యస్థానానికి చేరుకుంటారు. కానీ తాత్కాలికంగా ఉన్న బస్టాండ్లో బస్సుల కోసం గంటల కొద్ది నిలబడి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వం బస్టాండ్ పట్ల కాలయాపన చేస్తుందన్నారు. ప్రజలు రైలు దిగి వస్తున్నటువంటి ప్రజలకు కార్మికులకు అసౌకర్యంగా ఉన్నటువంటి బస్టాండ్ ను తక్షణమే ఆగిపోయిన ఆగి పోయిన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ రోడ్డు ఇరుకుగా ఉండడం మూలంగా వ్యాపారస్తులు రోడ్లమీద వ్యాపారం చేయడం మూలంగా ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయి. బస్టాండ్ ను అధికారులు ప్రజాప్రతినిలు పట్టించుకోని నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్రా ప్రతాప్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ ఐతథం నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజ్ రాయి నేనీ ఐలయ్య అడుప యాదగిరి ఎండి మహబూబ్ పాషా గణపాక ఓదేల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



వర్ధన్నపేట, ఆగస్టు 06, మనం ప్రతినిధి : రామవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కర్ర వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జెడ్పిటిసి,మార్గం బిక్షపతి,మాజీ వైసీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య,సీనియర్ నాయకులు, సిల్వర్ కుమారస్వామి,తుమ్మల యాకయ్య,గ్రామం మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి,రైత్ కన్వీనర్ సత్యం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుముల ఎల్లయ్య, మాజీ సర్పంచ్, సొసైటీ వైస్ చైర్మన్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా మేదరి సంఘం సేవలు అభినందనీయం

## - కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు రవిందర్



హన్మకొండ ఆగష్టు 6(మనం న్యూస్ ) : హన్మకొండ జిల్లా మేదరి మహేంద్ర సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కరీంనగర్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు మదిర రవిందర్ అన్నారు. ఇటీవల నూతనంగా తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం, అనుబంధ సంఘాల నాయకుల నియామకం జరిగింది. ఈ సందర్భంగా మదిర రవిందర్ అధ్యక్షతన హన్మకొండ జిల్లా నుండి నియమించబడిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దీకొండ సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ చందా స్వరాజ్యం, ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చందా రాజేందర్, ముఖ్య సలహాదారు దండు ఉపేందర్, న్యాయ సలహాదారు దీకొండ సర్జుమోహన్, సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీ మస్నా కుమారస్వామి, వెదురు సొసైటీ ఉపాధ్యక్షుడు కూచనపెల్లి మహేందర్ లకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్ప గుచ్ఛం అందించి, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు మదిర రవిందర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా మేదరి సంఘం వారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా మేదరి, అనుబంధ సంఘాలు తమ సేవా కార్యక్ర మాలను విస్తృతం చేయాలన్నారు. కులబాంధవుల ఆర్థికాభివృద్ధికి అందరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిపిరెడ్డి లచ్చయ్య, సహాయక కార్యదర్శి సిలివేరు సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవాధ్యక్షుడు ఏకుల లు రాజనర్సు, రాష్ట్ర ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసి డెంట్ రాపల వీరస్వామి ,తెలంగాణ మేదరి మహేంద్ర ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రతాపగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలలో నివాళులు అర్పించిన

## - ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్



పర్వతగిరి, ఆగస్టు 06, మనం ప్రతినిధి : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 91వ , జయంతి వేడుకను చాలా ఘనంగాఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోరకు జీవితం అంకితం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు సబంధ వర్గాలను ఏకం చేసి పోరాడిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శేషు, కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు పాలుగోన్నారు.

# చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



వరంగల్, ఆగష్టు6 (మనం న్యూస్ ) : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉ పాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రక్తదానం అంటే మరొకరికి ప్రాణం పోయేడమే - తెలంగాణ విజయ్



నల్లబెల్లి, ఆగస్టు 06, మనం న్యూస్ : రక్తదానం అంటే మరొకరికి ప్రాణం పోయేటమే అని బీఆర్ఎస్ యువ నాయకుడు తెలంగాణ విజయ్ అన్నారు. నల్లబెల్లి మండలంలోని కొండాయిలుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు తెలంగాణ విజయ్, మామిండ్ల గోపి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నర్సంపేట బీఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ఆధ్వర్యంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు తెలంగాణ విజయ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గంను అ బి. వృ ద్ధి లో ముందుంచారన్నారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల తీసుకొచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యంను, విద్యార్థులకు విద్యను అందించేలా కృషి చేశారని అలాంటి నాయకుడి జన్మదినం రోజు రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# గద్దర్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం - వర్ధన్నపేట ప్రజా సంఘాలు



వర్ధన్నపేట , ఆగస్టు 06 , మనం ప్రతినిధి : మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరి పట్ల అంజయ్య గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ ఉద్యమ స్ఫూర్తిని ప్రచారం చేస్తూ ఆయన ఆశయాలు కొనసాగింపుగా గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు రాజకీయ చైతన్యం చేస్తూ రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పంటలను సందర్శించిన డిఆర్డిఓ కౌసల్యాదేవి





దుగ్గొండి. ఆగస్టు 06 (మనం న్యూస్) :- దుగ్గొండి మండలంలో బుధవారం రోజు డిఆర్డిఓ కౌసల్య దేవి చాపల బండ గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పనులలో భాగంగా పశువుల పాక నిర్మాణం పనులు నర్సరీ నిర్వాణ హార్టికల్చర్ కింద మామిడి తోటల పెంపకం పనులను పరిశీలించడం జరిగింది తర్వాత అడవి రంగాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను చూడడం జరిగింది. తర్వాత దుగ్గొండి మండల సమైక్య కార్యాలయంలో పుట్టగొడుగుల పెంపకం పైన జరుగుతున్న 10 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఉపాధి హామీ నుండి అవకాశమున్న పండ్ల తోటలను పెంచుకొని రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందాలని తెలియజేయడం జరిగింది. మంజూరిలో ఉన్న పశువుల పాకలను తొందరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ఎంపీడీవో అరుంధతి , ఏపిడి రేణుక దేవి, డిపిఎం సుజాత , ఏపీవో శ్రీనివాస్, ఇ సి రాజు,టి ఏ లు రాజు, భ ద్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, ఫీల్డ్ అసిస్టెంట్ లు సుమలత, బాలు

# ఘనంగా బోనాల పండుగ వేడుకలు





సంగెం ఆగస్టు 6 మనం న్యూస్ : మండలంలోని గవిచర్ల గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలను గ్రామస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా జరిగింది. డప్పు చప్పుళ్ళు, నృత్యాల నడుమ మహిళలు తలపై బోనాలు, చేతిలో కొబ్బరికాయలు, పసుపు కుంకుమలు, పూలతో నిండిన పాత్రలు మోసుకుంటూ, అన్ని వీధుల గుండా పోచమ్మ తల్లి ఆలయానికి ఊరేగింపుగా తరలి వెళ్లారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు, నైవేద్యాలు, సమర్పించారు, అమ్మవారి పాటలు, వయోభేదం లేకుండా గల్లీల్లో మేలుకొన్న ఉత్సాహం, ప్రత్యేక పూజల నిర్వహణతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికగా నిలిచిన బోనాల పండుగ సందడి అంబరన్నంటీంది, ఉదయం నుంచి భక్తులు తరలి రావడంతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. వడ్ల కమ్మరి బోనం సమర్పణతో బోనాల సంబరాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాల్లో భక్తితో మహిళలు అమ్మవార్లకు వస్త్రాలు, బోనం సమర్పించి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు భారీగా ఆలయాలకు తరలిరావడంతో అమ్మవార్ల దర్శనానికి గంటల సమయం పట్టింది. అమ్మవారికి బోనాలను సమర్పించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. హలయాలను సర్వంగ సుందరంగా రంగురంగుల విద్యుత్తు దీపాలతో శోభయామానంగా అలంకరించారు. పోచమ్మ తల్లికి కోళ్లు, మేకలను బలి ఇచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, కాపులకనపర్తి సొసైటీ వైస్ చైర్మన్ ముడిదే శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల తర్వాత దిగుబడి.. ముప్పై ఏళ్ల పాటు ఆదాయం

**జిల్లాలో 6000 ఎకరాల్లో సాగు**

**నర్సంపేట డివిజన్‌లో 2200 ఎకరాలు**

**ఆయిల్ పామ్ పంట పాగుపై ఆసక్తిని పెంచుకోవాలి**

**వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస రావు**





**చెన్నారావుపేట, మనం న్యూస్ :** మొక్కలు నాటితే ముప్పై ఏళ్ల పాటు దిగుబడి వచ్చే ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని వరంగల్ ఉద్యాన అధికారి శ్రీనివాస రావు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో బుధవారం అయిల్ తోటలను ఉద్యానశాఖ అధికారి తరుణ్తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కల దగ్గరి నుంచి మార్కెటింగ్ దాకా ప్రభుత్వం సహకారం అందిస్తుండడంతో నర్సంపేట డివిజన్‌లో ప్రతి సంవత్సరం సాగు పెరుగుతోందన్నారు. వరంగల్ జిల్లాలో 6000 ఎకరాల్లో, నర్సంపేట డివిజన్‌లో 2200 ఎకరాల్లో ఇప్పటికే ఆయిల్ పామ్ సాగు విస్తరించిందని తెలిపారు. రైతులు ఈ పంటను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందుతున్నానపి వివరించి పలు సూచనలు చేశారు.

**సర్కారు ప్రోత్సాహం :** దేశంలో వంటనూనెలల్లో ఎక్కువగా పామాయిల్ వాడుతున్న విషయం తెలిసిందే. అయితే డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి లేకపోవడంతో ప్రభుత్వం ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. దేశీయంగా ఉత్పత్తి పెంచితే రైతులకు ఆదాయం పెరగడంతో పాటు దేశం ఆర్థికంగా ముందుకు వెళ్తుందన్న లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా నర్సరీల్లో ఒక్కో మొక్క రూ.193 ఉండగా, రైతుల నుంచి కేవలం రూ.20 మాత్రమే వసూలు చేస్తున్నారు. మిగతా రూ.173 (దాదాపు 90 శాతం)ను ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంతేకాదు మొక్కలు నాటిన తర్వాత నిర్వహణ ఖర్చుల కింద ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందిస్తోంది.

**డ్రిప్ :** డ్రిప్ ఇరిగేషన్ కింద సబ్సిడీపై 12.20 ఎకరాల వరకు డ్రిప్ సదుపాయం కల్పిస్తోంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీ రైతులకు ఐదు ఎకరాల వరకు 90 శాతం, ఐదెకరాలు దాటితే 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తోంది. అంతేకాదు, పంటను కొనుగోలు చేయడానికి జిల్లా కో అయిల్ కంపెనీలకు ప్రభుత్వమే కాంట్రాక్టు ఇస్తోంది.

**ఎకరాకు 10 నుంచి 15 టన్నుల దిగుబడి :** ఆయిల్ పామ్ మొక్కలు ఎకరాకు 55 వరకు నాటుతారు. మూడేండ్లు పూర్తయిన తర్వాత నాలుగో యేడాది నుంచి దిగుబడి (4 నుంచి 6 టన్నులు) మొదలవుతుంది. ఐదో సంవత్సరంలో (8 నుంచి 10 టన్నులు), ఆరో సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో (10 నుంచి 15 టన్నులు) దిగుబడి లభిస్తుంది. ఈ దిగుబడి 30 నుంచి 35 ఏళ్ల వరకు కొనసాగుతుంది. ప్రస్తుతం టన్నుకు రూ.20,000 పలుకుతోంది. ఈ లెక్కన సరాసరిగా ఎకరాకు రూ.3 లక్షలు వచ్చినా, రూ.లక్ష ఖర్చులు పోనూ రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. అంతేకాదు ఈ మొక్కల మధ్య కూరగాయలు, ఆకుకూరలను అంతర పంటలుగా వేసుకోవచ్చు. నాటు, టర్కీ, గిరిరాజ్ లాంటి కోళ్లు, పశువులను కూడా పెంచుకోవచ్చు.

**రైతులు ముందుకు రావాలి :** ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోంది. సబ్సిడీ కింద మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ అందించడమే కాకుండా, నాలుగేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు కూడా ఇస్తోంది. నెక్కొండ డివిజన్‌లో( ఖానాపూర్ 380 , చెన్నరావుపేట390, నెక్కొండ390) గత మూడేళ్లలో ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. ఫీల్డ్ విజిట్ చేసి సహకారం అందిస్తున్నామని తెలిపారు.

**వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ :** “రైతులు వరి, పత్తి వంటి సాంప్రదాయ పంటల మీదనే ఆధారపడకుండా పంటల మార్పిడిపై దృష్టి సారించాలి. ఆయిల్ పామ్ అనేది వరి, పత్తికి ఒక మంచి ప్రత్యామ్నాయ పంట. తక్కువ నీటితో, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం ఇచ్చే పంట ఇది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి. ఇది రైతులకు ఆర్థికంగా మరింత భద్రతను ఇస్తుంది. పంట దిగుబడికి, మార్కెటింగ్‌కు కూడా ప్రభుత్వమే పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది” అని అన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

## - మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



మనం న్యూస్ రాయపర్తి ఆగస్టు 6 : అబద్ధపు హామీలతో , ప్రజలనుమోసం చేసికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు.బుధవారం మండలంలోని మైలారం గ్రామంలో చెరికల కమిటీ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఊకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ,బీజేపీ నాయకులు నాగపూరి రాంబాబు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు దికొండ దేవేందర్,దికొండ సుధాకర్, దామర శెట్టి ఆగయ్య,బుర్ర రవి,కత్తి వెంకన్న, బండారి రాజు, రామగిరి భాస్కర్, అడ్లూరి రాంబాబు, చిదిరి రాజు, బండపల్లి సిద్దు లు బీజేపీ వీడి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.కేసీఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని అన్నారు.కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత మాదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ను బిఆర్ఎస్ నాయకులను ఇబ్బందులు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు తో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందినని అన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఇబ్బంది పెడితే ప్రజలందరూ తిరగబడుతారని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా బిసి రిజర్వేషన్ల పేరుతో సిఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతోనే స్థానిక ఎన్నికలు జరుగకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య,ఐత రాంచందర్, లేతకుల మధుకర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్,బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, సదా శ్రీనివాస్, గబ్బేట యాకయ్య, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, రమేష్, గౌని అఖిల్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ త్యాగం చిరస్మరణీయం



సంగెం ఆగస్టు 6 మనం న్యూస్ : మండలంలోని గవిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలు పెరగని పోరాటం సాగించి జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు తెలంగాణను కాపాడుకోవాలని దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు. మలిదశ ఉద్యమానికి పునాది వేసిన జయశంకర్ స్ఫూర్తి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దోనికెల రమ శ్రీనివాస్, పత్తిపాక రమేష్, మాజీ ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, అచ్చ నాగరాజు, చెన్నూరి యాకయ్య, భాషిపాక సదయ్య, అచ్చ బాలరాజు, ముప్పు నాగేష్, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి లో పోషమ్మ తల్లి బోనాల పండుగ లోపూజలు చేసిన ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్



పర్వతగిరి,ఆగస్టు 6 ( మనం న్యూస్) : పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా పోచమ్మ దేవాలయంలో గ్రామస్తులతో కలిసి పోచమ్మతల్లి చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా మన గ్రామ ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మొక్కులు సమర్పించినగ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ శేషు, పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



చెన్నారావుపేట, మనం న్యూస్ : త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ వారి ఆధ్వర్యంలొ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయిగూడెం గ్రామం లో ఆగస్టు నెల 16 వ తేది నుండి 20 వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహించనున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాష్ ఆచారి అన్నారు. ఈ వేడుకల ఆహ్వాన పత్రికలను చెన్నారావుపేట ఎమ్మార్వో మహమ్మద్ హమీద్ అలీ , ఎంపీడీవో ఆఫీస్ , చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో గోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ సభ్యులు కిరణ్ ఆచారి, హనుమయ్య, శరత్ , కట్టయ్య, పద్మ నిర్మల రావణాచారి, విక్రమాచారి, అక్షయ, రోహిణి, శ్రీముఖి లు పాల్గొన్నారు.

# కర్ర వెంకటరెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

వర్ధన్నపేట, ఆగస్టు 06, మనం ప్రతినిధి : అనారోగ్యంతో మృతి చెందిన కర్ర వెంకటరెడ్డి భౌతిక దేహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.వర్ధన్నపేట మండలం రామారం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కర్ర వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మృతుడి నివాసానికి వెళ్లి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్ పెంచికాల కుమార స్వామి, రామారం గ్రామ మాజీ సర్పంచ్ కుల్లా వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మురళి, ఉప్పరపల్లి గ్రామ నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు, మాజీ ఎంపీటీసీ భూషబోయిన సంపత్ యాదవ్, సోమిరెడ్డి, యాకయ్య , శ్రీనివాస్ రెడ్డి ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ గుడికి రోడ్డులేక... భక్తుల తంటాలు

# ఊకల్ గ్రామస్తుల ఆవేదన



మనం న్యూస్ రాయపర్తి ఆగస్టు 6 : మండలం లోని ఊకల్ గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ గుడికి రహదారి లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతీ సంవత్సరం ముత్యాలమ్మకు మొక్కులు తీర్చేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నప్పటికీ, ఆలయానికి వెళ్లే మార్గం లేకపోవడంతో బురదలో పడుతూ లేస్తూ నడవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు సమస్య వల్ల కొంతమంది గుడి దగ్గరికి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఇన్నేళ్లుగా పాలకులు మారినా మా పరిస్థితి మారలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో కూడ రహదారినీ పట్టించుకోకపోవడంతో ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుర్తి ఎమ్మెల్యేకు రహదారి సమస్యను తెలియజేయగా,త్వరలో రహదారి వేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికీ ఆ రోడ్డు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లే రహదారిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్న భూమిని వెలికి తీసి, రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఎప్పుడు మాకీ బాధల నుంచి విముక్తి..? ఎప్పుడు మా అమ్మవారి దర్శనానికి సులభంగా వెళ్లగలుగుతాం..? అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థుల కోరుతున్నారు.

# అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

## - ముర్రు పాల విశిష్టతపై అవగాహన



మనం న్యూస్ రాయపర్తి ఆగస్టు 6 : ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా మండలంలోని ఆర్ఆర్ కాలనీ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం విద్యార్థులకు అక్షరాఅభ్యాసం, అన్నప్రసన్న, శ్రీమంతాలు, అంగన్వాడి వారోత్సవాలు ఘనంగా అంగన్వాడి టీచర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ అరుణ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఏడు నెలల నుండి అనుబంధ హారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు మేధోశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతాయని, ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం , ఉబకాయం లాంటి జబ్బులు రాకుండా నిరోదితీస్తాయని వారు అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా రోజా, పిల్లల తల్లులు అశ్విని, రమ, శృతి, ఉష, వీణ, రేణుక టీచర్లు సావిత్రి, విజయలక్ష్మి, శ్రీదేవి, గర్భనిలు, బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరిన యాదవ కులస్తులు



మనం న్యూస్ రాయపర్తి ఆగస్టు 6 : మండలంలోని మరిపురాల గ్రామానికి చెందిన యాదవ కులస్తులు బిఆర్ఎస్ పార్టీకి నీ విడి తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా యాదవ కులస్తులు మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎటువంటి సహకారం లభించకపోవడంతో, పార్టీ నాయకుల నిర్లక్ష్య ధోరణితో విసుగుచెంది, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీలో చేరిన వారికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాల నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామ్యా నాయక్, సోమన్న, బిక్షం నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకుల సస్పెన్షన్ ఎత్తివేత



చెన్నారావుపేట, మనం న్యూస్ : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం అచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డక్క శ్రీనివాస్ ల సస్పెన్షన్ ఎత్తివేసినట్లు ఎమ్మెల్యే గురించి మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్, ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు,ఉపాధ్యక్షులు దౌడ్ భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిపురం నరసయ్య, ఉపాధ్యక్షులు కంకలఓనాప, గుడిశాలశ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, మడిపెద్ది రాములు,అల్లి రాజకుమార్, అల్లి అనిల్, ఈర రాజ్ కుమార్, పసునూరి శ్రీకాంత్, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



మనం న్యూస్ రాయపర్తి ఆగస్టు 6 : మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 91వ , జయంతి వేడుకను మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ తొలి తరానికి ఊపిరి మలి తరానికి మార్గదర్శి అయిన జయశంకర్ జీవితం ఒక పాటనీయ గ్రంథమని ,జయశంకర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ పీఎం కృష్ణమాచార్యులు,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మనం

## మహబూబాబాద్

గురువారం | 07 ఆగస్టు | 2025 | పేజీలు - 13




# సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

**- ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 6,(మనం న్యూస్): సింగరేణి కంపెనీ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య బుధవారం పార్లమెంట్ లో డిమాండ్ చేశారు. ఈ మేరకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీ (SCCL)పై కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, మరియు భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరిగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

# అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

## ముర్రు పాల విశిష్టతపై అవగాహన



నర్మెట ఆగస్టు 06 ( మనం న్యూస్): ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా నర్మెట మండల కేంద్రంలో అంగన్వాడి ఐదవ కేంద్రంలో బుధవారం అంగన్వాడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఏడు నెలల నుండి అనుబంధ హారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు మేదోశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతాయని, ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం , ఉబకాయం లాంటి జబ్బులు రాకుండా నిరోదీతీస్తాయని వారు అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బి. రజిత కుమారి, విజయలక్ష్మి, దన్నారపు శోభా దేవి, స్వరూప రాణి, సృజన, తల్లులు గర్భినిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు నివాళులు అర్పించిన కలెక్టర్.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అందరికి ఆదర్శ ప్రాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బి. అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..

**- వెంకట్రాములు. సిపిఐరాష్ట్రకార్యవర్గసభ్యులు**



పర్వతగిరి, ఆగష్టు 6 ( మనం న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ మాజీఉపాధ్యక్షులు కామ్రేడ్ బి. అయోధ్య యాక్సిడెంట్ లో అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటి పాముల వెంకట్రాములు ఒక సంతాప ప్రకటనలో తెలియజేశారు. సూర్యాపేట నుండి హైదరాబాద్ వెళుతుండగా ఈరోజు ఉదయం కారు యాక్సిడెంట్లురై ప్రమాదవ శాత్తు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. సామ్యవాద సిద్ధాంతాలకు ఆకర్షితుడై సిపిఐ లో చేరిన అయోధ్య అంచెలంచెలుగా ఎదిగి ఖమ్మం జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులుగా బాధ్యత లు ఎంతోసమర్ధ వంతం గా నిర్వహించారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సంక్షేమ కోసం అనేక ఉద్యమాలు ని ర్వహించారని, వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని జోహార్పించారు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి.

**- మాజీ మంత్రి దయాకర్ రావు**




పాలకుర్తి ఆగస్టు 6 (మనం న్యూస్): ఆచార్య జయశంకర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆచార్య శంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి దయాకర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను అమలు చేసే దిశగా మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది అన్నారు. జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనం అందించే ఘన నివాళి అని యువత అంత వారిని ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్ళాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల పార్టీ నాయకులు బానోతు మహేందర్ నాయక్, కటారి పాపారావు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమహిళా శక్తి ఎందరో మహిళలకు స్వయం ప్రతిపత్తి.

- రుణాలు అందించి.. చేయూత ఇచ్చి.
- ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్.
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరెట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ 2 లక్షల ఋణం తో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. కలెక్టర్ స్వయం గా స్టవ్ వెలిగించి పాలు పెట్టి వ్యాపారం బాగా జరగాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం డి ఆర్ డి ఏ పీడీ, ఎల్. డి.ఎం, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని చాలా బాగుందని మహిళా సంఘ సభ్యురాలు మంజుల ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ఒక్క మహిళ ఎవరిపైన ఆధారపడకుండా మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు. వవిత టీ స్టాల్ లో కేవలం టి అమ్మకం ఒక్కటే కాదని డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు ఈ కార్యక్రమం లో ఏ. పి. డి, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పశు వైద్యశాల

- తడిసి ముద్దవుతున్న మందులు, రిజిస్టర్లు
- పట్టించుకోని పాలకులు, జిల్లా అధికారులు




మనం న్యూస్ ఆగస్టు 06 భీమదేవరపల్లి: మండల కేంద్రంలోని ముల్కనూరు పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. చిన్నపాటి వర్షానికే మొత్తం గదులు ఊరుస్తుండడంతో విలువైన మందులు, కాగితాలు, పలు రికార్డులు తడిసి పోతున్నాయి అని వాపోతున్నారు.ఇక్కడి పశువైద్యాధికారి పశువైద్యశాల భవనానికి తాత్కాలి మరమ్మతులు చేపట్టాలని ఉన్నతాధికారుల కు వివరించిన ఏ మాత్రం ఫలితం లేదన్నారు. ఈ వైద్యశాల పరిస్థితిని జిల్లా అధికారులు కు విన్నవించి వినతిపత్రం అందించిన స్పందన కారువైంద న్నారు.శిథిలావస్థకు చేరిన ఈ భవనాన్ని తొలగించి కొత్తది నిర్మిస్తేనే ఉపయోగం ఉంటుందని పశుపోషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికయినా ఎమ్మెల్యే, జిల్లా అధికారులు దృష్టి సారించి వెంటనే మరమ్మతులు చేయించడమో, నూతన భవనం నిర్మించడం చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ భవన పరిస్థితిపై పశు వైద్యాధికారి వివరణ కోరగా వైద్యశాల భవనానికి మరమ్మతులు చేయించాలని ఉన్నతాధి కారులకు విషయం తెలియజేసి నివేదికలను అందించామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యులే

- తాళ్లపల్లి వెంకటేశ్వర్లు



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 6,(మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చిన్నపెండ్యాల శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ క్రమం లోనే తమ వంతుగా మొక్కలు నాటడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో చిన్నపెండ్యాల గౌడ సంఘం కమిటీ ఉపాధ్యక్షుడు పూజారి రాజుమోహన్, సభ్యులు గట్టు రవి, తాళ్లపల్లి మొగిలి, తాళ్లపల్లి రాంనారాయణ, తాళ్లపల్లి క్రాంతికుమార్, మాచర్ల లక్ష్మణ్, తాళ్లపల్లి రాజు (కేకే), తాళ్లపల్లి రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనగామకు బీజేపీ చీఫ్ రాంచందర్ రావు రాక.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): నేడు జనగామ కు బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రాంచందర్ రావు రానున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా జిల్లా కు రానున్న సందర్భంగా బీజేపీ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికెందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.మొదటగా బస్టాండ్ చౌరస్తా లొ ఆయనకు స్వాగతం పలికి అక్కడినుండి జూబ్లీ గార్డెన్ వరకు ర్యాలీ తో రానున్నారని జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఒక ప్రకటన లొ తెలిపారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి

- జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ నాయక్.



మనం న్యూస్ కాటారం ఆగస్టు 6: లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్ నాయక్ ను నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ అందించారు. ఎన్నిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మహాముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్ గత 15 సంవత్సరాలుగా లంబాడ హక్కుల పోరా సమితి ఉద్యమంలో జాతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ కు జాతీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు ముర్రు పాల విశిష్టతపై అవగాహన



డోర్నకల్ ఆగస్టు 06 ( మనం న్యూస్): ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా డోర్నకల్ మండల ఉయ్యాలవాడ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం విద్యార్థులకు అక్షరాఅభ్యాసం, అన్నప్రసన్న, శ్రీమంతాలు, అంగన్వాడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ, సూపర్వైజర్ శారద, మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఏడు నెలల నుండి అనుబంధ హారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు మేధోశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతాయని, ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం , ఉబకాయం లాంటి జబ్బులు రాకుండా నిరోదితీస్తాయని వారు అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ అంగన్వాడి టీచర్లు సావిత్రి, విజయలక్ష్మి, శ్రీదేవి, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, తల్లులు గర్భనిలు, బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న వస్త్రాలు కావాలి అన్వాయిదాలు కాదు..



ధర్మసాగర్ ఆగస్టు 6( మనం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల వార్షిక సభ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు ."ప్రపంచ శాంతి కోసం సైన్స్ "అను అంశాల నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు కవితల ,ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రపంచ శాంతికి మనమంతా కట్టుబడి ఉండాలని తెలిపారు .ఈ సదస్ కు ముఖ్యఅతిథిగా, ప్రధాన వక్తగా హాజరై విశ్రాంత అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ హిరోషిమా, నాగసాకిలపై అన్వస్త్ర దాడులు ప్రపంచ మానవ చరిత్రలో అత్యంత విషాదకరమైన సంఘటన. దీనివల్ల వేలాది మంది మానవులు చనిపోవడం అత్యంత బాధాకరం. మానవ అభివృద్ధికి ,సంక్షేమానికి కావాల్సింది అన్న వస్త్రాలు కానీ అన్వాయిదాలు కాదు. శాస్త్ర సాంకేతిక ఫలాలు మానవ ప్రగతికి తోడ్పడాలి కానీ వినాశనానికి కాదు అన్నారు. సదస్సు సమన్వయకర్త సురేష్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండలంలో గత సంవత్సర కాలంగా చేసిన కార్యక్రమాల నివేదికను తెలిపారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు కవితా దేవి మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహించే ఇలాంటి వైజ్ఞానిక సదస్సులు విద్యార్థుల్లో బాల్య దశలోనే ప్రశ్నించే తత్వము, శాస్త్ర దృక్పదము పెంపొందేలా చేస్తాయని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, కిరణ్మయి ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్కో సి. ఈ ని కలసిన ఐ. ఎన్. టీ. యూ. సి నాయకులు.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): ట్రాన్స్కో వరంగల్ జోన్ పరిధిలో నూతనంగా ఎంపికైన ఐ. ఎన్. టీ. యూ. సి - 327 ట్రాన్స్కో కంపెనీ సెక్రటరీ ఆర్. శ్రీనివాస్, కంపెనీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ టి .అశోక్, జాయింట్ సెక్రటరీలు శ్రీనివాస్ రెడ్డి ,మైసరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రవికుమార్, షర్మిల లు వరంగల్ జోనల్, రీజినల్ బృందంతో కలిసి చీఫ్ ఇంజనీర్ శ్రీరామ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గణేష్, ఎస్. ఈ నారాయణరెడ్డి, ఎస్. ఏ. ఓ అశోక్ కుమర్ లను బుధవారం మర్యాదపూర్వకంగా అధికారులను సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ మొహన్ ,జోనల్ సెక్రెటరీ రమేష్ , జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ , సురేష్, శ్రీనివాస్, రీజినల్ ప్రెసిడెంట్ విజయ్ ,రీజినల్ సెక్రెటరీ నగేష్, సీనియర్ నాయకులు కర్ణాకర్, మౌలానా కనకయ్య, నవీన్ ,రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలకా బలపం పట్టిన పాఠశాలకే ప్రాధానోపాధ్యుడయ్యాడు

- **దశాబ్ద కాలం విజ్ఞానాన్ని అందించిన పాఠశాలకే రెండు దశాబ్దాలు ఉపాధ్యాయుడు**
- **2023 లో కలెక్టర్ ప్రావీణ్య తో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న**
- **పర్వతగిరి జడ్పీ ఎచ్ఎస్. హెడ్ మాస్టర్.. పాక రమేష్ బాబు**




పర్వతగిరి , ఆగస్టు 6 ( మనం న్యూస్ ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ప్రస్తుతం పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న పాక రమేష్ బాబు 1975 సంవత్సరంలో ఇదే పాఠశాలలో ఒకటవ తరగతిలో ప్రవేశము పొంది పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకున్నారు. 1991 లో టీచర్ గా ఇదే స్కూల్ లో ఉపాధ్యాయ వృత్తినీ ప్రారంభించారు వరంగల్ లో 6 సంవత్సరాలు , మొగిలిచెర్ల లో 8 సంవత్సరాలు ప్రభుత్వ పనిచేయడంజరిగింది. తిరిగి పర్వతగిరి జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాల లో చేరటం జరిగింది సరిగ్గా 50 సంవత్సరాల తర్వాత ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేయడం నా జీవితంలో మర్చిపోలేని అదృష్టమైన అద్భుత ప్రయాణంగా భావిస్తున్నాను అని ఆయన అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ఉపాధ్యాయ వృత్తిలో వందమంది ఉత్తమ ఉపాధ్యాయులను తయారు చేసే జ్ఞాన శక్తిని ఆ భగవంతుడు నాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను. దశాబ్ద కాలం పాటు విజ్ఞానాన్ని అందించిన ఈ పాఠశాలలోనే రెండు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా సేవలందించడం నా అదృష్టం. ఉపాధ్యాయ వృత్తిలో విజయవంతంగా రాణిస్తున్న నాకు అన్నివేళలా సహకరించిన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు, ఆత్మీయ మిత్రులకు, ముఖ్యంగా నా ఉత్తమ శిష్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మున్ముందు ఇదే సహకారం అందించాలని అభిలాషిస్తున్నానని ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు.

# కల్వల మోడల్ స్కూల్లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

- **మహిళలు ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లో డీపీలు పెట్టద్దు..**
- **భవిష్యత్తు అంత చదువుదే.**
- **మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**



కేసముద్రం ఆగస్టు 06(మనం న్యూస్): కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ నందు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ మోసం బాగా జరుగుతున్నాయి. ఎవరికి ఓటిపి చెప్పవద్దు చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా లోన్ తీసుకోకూడదు ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా మీ ఫోటోలు పెట్టకూడదు అని సూచించారు విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించాలి గురువులకు మీ తల్లిదండ్రులకు పేరు తెప్పించాలి అని ఉద్బోధించారు'గొప్ప పుస్తకాలలో గొప్ప వ్యక్తులు మనతో మాట్లాడతారు. అత్యంత విలువైన వారి ఆలోచనలను అందిస్తారు అని ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరుల్ సీఐ సర్వయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, కృష్ణ, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సోమయ్య,సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లులు ముర్రుపాలు పట్టిస్తే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. - డాక్టర్ సంధ్యారాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి



పాలకుర్తి ఆగస్టు 6 మనం న్యూస్: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లులు ముర్రుపాలు పట్టిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సంధ్యారాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు లలో భాగంగా బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.మల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా డాక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం అయినా వెంటనే పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలు పుట్టిన బిడ్డకు పట్టాలని వెంటనే తల్లి రొమ్ము పుట్టిన బిడ్డకు పట్టించడం వల్ల తల్లి మెదడులో నాడి కణాలకు స్పర్శ కలిగి తల్లికి పాలు ఉత్పత్తి అవుతాయన్నారు. తల్లికి బిడ్డకి అనుభధం ఏర్పడుతుంది బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా చేస్తుంది బిడ్డకు బిడ్డకు కుదూరం అందరూ పాటించాలని తెలిపారు. ఐసీడీఎస్ ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు చంద్రకళ,శోభారాణి స్కూల్ టీచర్ శిరోమణి అంగన్వాడి టీచర్స్ ఏ. జయసుధ, ప్.ఎలిజబెత్,పి.రాజేశ్వరి,భువనేశ్వరి,ఆశా వర్కర్లు, అన్నపూర్ణ, రామ, ఉపేంద్ర, రేణుకా, జమున, ఉపేంద్ర. గర్భిణీ స్త్రీలు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిద్దాం

**- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

మనం న్యూస్ ఆగస్టు 06 భీమదేవరపల్లి: మోసపూరిత వాగ్దానాలతో గద్దనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో బుధవారం భీమదేవర పల్లి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.




స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ డా.సుధీర్ కుమార్, మండల మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మండల అధ్యక్షుడు సురేందర్, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రోళ్లకల్, నారాయణ పురం అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు...

- **బిడ్డ పుట్టిన గంటలోపే పసుపు రంగు తిక్కటి పాలు ( ముర్రు పాలు ) అమృతం వంటివి**
- **బిడ్డకు తాగించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది**
- **తల్లులకు ముర్రు పాల విశిష్టతపై అవగాహన కల్పించిన**
- **అంగన్వాడి టీచర్ కరిమిల్ల పద్మ, కోమలత, కల్పన**



పర్వతగిరి,ఆగస్టు 06 ( మనం న్యూస్): ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా పర్వతగిరి మండలంలో రోళ్లకల్ , నారాయణ పురం అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంగన్వాడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కరిమిళ్ల. పద్మ , కోమలత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఏడు నెలల నుండి అనుబంధ హారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు మేదోశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతాయని, ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం , ఉబకాయం లాంటి జబ్బులు రాకుండా నిరోదితీస్తాయని వారు అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కరిమిళ్ల. పద్మ, కోమలత , కల్పన మెడికల్ ఆఫీసర్ డాక్టర్. రామ ఆయా వర్కర్స్ విజయ తల్లులు గర్భనిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ది జన్మదిన వేడుకలు

**– తెలంగాణ ఉద్యమ నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): జన్మదిన వేడుకలను బుధవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రేటర్ వరంగల్ బీఆర్ఎస్ 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు , నాయకులు పేరుకారి శ్రీధర్ రావు, పులి రజనీకాంత్, తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య



నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

**- జిల్లాచేనేత జౌళి శాఖ అధికారిని చౌడేశ్వరి.**

జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): ఈనెల 7వ తేదీన గురువారం జనగామ జిల్లాలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నందున చేనేత కార్మికులు అందరూ తప్పనిసరిగా ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి చౌడేశ్వరి తెలిపారు. ముందుగా ఉదయం 8.30 గంటల నుండి రోడ్లు భవనాలు అతిథి గృహం వద్ద నుండి 9:30 గంటల వరకు మున్సిపాలిటీ కార్యాలయము వద్దకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. తదనంతరం మున్సిపల్ కార్యాలయం లో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని చేనేత కార్మికులందరు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెలవారి సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాములను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాంల వద్ద పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ అంశాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాంలకు వేసి ఉన్న సీల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నార్లాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు...



పరకాల ఆగస్టు 6 మనం న్యూస్: నడికుడ మండలం నార్లాపూర్ గ్రామం లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలకు , బాలింతలకు సమావేశం ఏర్పాటు చేసి తల్లి ప్రసవించిన గంటలోపు పిల్లలకు ముర్రుపాలు పట్టించాలి. ఈ పాలు పసుపురంగులో జిగటగా ఉంటాయి . ఈ పాలు తాగించడం ద్వారా పిల్లలకు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. ముర్రుపాలు పిల్లలకు మొదటి టీకా . తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన తల్లకి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుంది. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలి. తల్లిబిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ఆడవారిలో వచ్చే రొమ్ముక్యాన్సర్ రాకుండ నివారించవచ్చు అని తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుగుణ శ్యామలత . ఏఎన్ఎం శారద. ఆశ వర్కర్లు రమాదేవి ఆయాలు మాధవి గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కిరాయి చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటాం!

### మండల పరిషత్ కాంప్లెక్స్ వ్యాపారుల సమావేశంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి



మరిపెడ, ఆగస్టు 6 (మనం న్యూస్): మరిపెడ ఎంపీడీవో కాంప్లెక్స్ పరిధిలో ఉన్న వ్యాపారస్తులు కిరాయి చెల్లించకుండా! నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, కాంప్లెక్స్ వ్యాపారస్తులను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ కాంప్లెక్స్ వ్యాపారస్తుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. కాంప్లెక్స్ పరిధిలో 20 షాపులు ఉ ఒడగా! అందులో పాత కాంప్లెక్స్ పరిధిలో నాలుగు షాపులు, కొత్త కాంప్లెక్స్ పరిధిలో ఇద్దరు 5 గురు కిరాయిలు చెల్లించడం లేదని రూ : 1, 30,360 బకాయిలు ఉన్నాయన్నారు. వారికి ఇచ్చిన గడువు పూర్తయిందని తెలిపారు. సకాలంలో బిల్లులు చెల్లించని సదరు వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. వారికి ఇచ్చిన గడువులోపు డబ్బులు చెల్లించాలని, లేనియెడల వారికి కేటాయించిన కాంప్లెక్స్ ను రద్దు చేయడం జరుగుతుందని, దాంతోపాటు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యాపారస్తులు మాట్లాడుతూ! వ్యాపార సముదాయాలకు అడ్డంగా చిల్లర దుకాణాలు కూరగాయ దుకాణాలు అడ్డొస్తున్నాయని, వ్యాపారాలు సక్రమంగా సాగక కిరాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్డు నుండి ఎంపీడీవో కాంప్లెక్స్ పరది వరకు అంగడి రోడ్డులో చిరు వ్యాపారస్తులను వెనకకు తరలించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని, పోలీసులు మున్సిపల్ కమిషనర్ ల సహకారంతో రోడ్లపై పెట్టిన షాపులను తొలగిస్తామని ఎంపీడీవో కాంప్లెక్స్ వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ ధారావత్ సోమ్లా నాయక్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, పలు వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

## ఓపెన్ స్కూల్ ఒక వరం.

### – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): ఓపెన్ స్కూల్ ఒక వరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం ఓపెన్ స్కూల్ పోస్టర్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ: ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ ఇంటర్ సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. వయస్సు తో సంబంధం లేకుండా ఓపెన్ స్కూల్లో 14 ప్లస్ వయస్సు ఉ న్నవారు ఎస్ ఎస్ సి కి,15 ప్లస్ వయస్సు ఉన్నవారు ఇంటర్ కు అర్హులే అని తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు సులభంగా ఉంటాయని విద్యార్థులు పరీక్షకు సిద్ధం కావడానికి తగినంత సమయం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ అనగోని సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రోళ్లకల్లు,నారాయణపురంగ్రామాలలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్

పర్వతగిరి,ఆగస్టు 6 (మనం న్యూస్ ): పర్వతగిరి మండలం నారాయణపురం, రోలకల్ గ్రామాలలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ నిర్వహించినారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మండల ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుని ప్రత్యేక పూజలు జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమం లోనారాయణపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్, రోల్లకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాంగ్య నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, నాయకులు



అశోక్, భాస్కర్,గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్, కొత్తూరు రవి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను నేటి యువత కొనసాగించాలి

మనం న్యూస్ చిట్యాల ఆగష్టు 6: తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ గారి జయంతి మరియు అణగారిన వర్గాల ఆత్మగౌరవ చిహ్నం , ప్రజా విప్లవ గాయకుడు గద్దర్ గార్ల ఆశయాలను నేటి యువత కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య టీఎస్ ఎంఆర్పిఎస్ జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య చిట్యాల ఏ వై ఎస్ మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ అన్నారు. బుధవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో కొత్త పెల్లి జయశంకర్ సార్ జయంతి మరియు గద్దర్ వర్ధంతి కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సృష్టికర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన



జయశంకర్ సార్ గారి జయంతి మరియు తన ఆటపాటతో సమాజాన్ని చైతన్యపరిచి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతరాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిన పోరాట యోధుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న వారు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ సమాజంలో నేటి యువత వారి ఆశయాలను కొనసాగించుటకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, మండల నాయకులు పాముకుంట్ల చందర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలి. - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): హనుమకొండ: ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేదిక, బ్యారికేడింగ్, స్టాల్స్ ఏర్పాటు, విద్యుద్దీపాల అలంకరణ, తాగునీటి సౌకర్యం, గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్లన్నీ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు.



వివిధ డిపార్ట్మెంట్ల వారిగా ఆయా శాఖలకు సంబంధించిన అంశాలతో రూపొందించిన స్టాల్స్ ను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మల్లమ్మ మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొనివెళ్లిన దొంగలు. - పర్వతగిరి ఎస్ఐ. బి. ప్రవీణ్

పర్వతగిరి , ఆగష్టు 6 ( మనం న్యూస్): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో మంగళవారం పగలు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి వచ్చి పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన సంఘటన జరిగింది. ఎస్ఐ బి. ప్రవీణ్ బాధితురాలి మనుమడు బండి రామకృష్ణ పిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలి మనవడు /ఫిర్యాది బండి రామకృష్ణ, తండ్రి సంపత్ కుమార్, 35 సంవత్సరాలు, యాదవ, వ్యవసాయము గ్రామం. చింత నెక్కొండ తన నానమ్మ/బాధితురాలు బండి మల్లమ్మ ,భర్త మల్లేష్, 85 సంవత్సరాలు, ఈరోజు తన ఇంటి వద్ద ఉండగా ఉదయం అందాజ 11:20 నిమిషాల నుండి 11:55 మధ్యన ఇద్దరు గుర్తుతెలియని దొంగలు మోటార్ సైకిల్ పై వచ్చి ఒకరు ఇంటిలోకి వచ్చి అమ్మ బాగున్నావా అంటూ గదమ పట్టుకొని అడగగా బాగున్న అనీ చెప్పేలోపే మల్లమ్మ మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొని మోటార్ సైకిల్ పై వెళ్లినారని ఇట్టి పుస్తెలతాడు సుమారు 36 గ్రాములు విలువ ఉంటుందని దీని విలువ 1,50,000 రూపాయలు ఉంటుందని



బండి రామకృష్ణ ఇచ్చిన దరఖాస్తు పై పర్వతగిరి పిఎస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందని పర్వతగిరి ఎస్ఐ. బి.ప్రవీణ్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన కృషిబాలుడు ప్రొఫెసర్ జయశంకర్ సర్..

- నడికూడఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకలు..
- పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎంపీడీవో గజ్జెల విమల ..



పరకాల ఆగస్టు 6 మనం న్యూస్: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించిన తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన కృషి బలుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ అని నడికుడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజ్జెల విమల అన్నారు. బుధవారం నడికుడ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో విమల జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్డి పట్టా పొంది, ప్రిన్సిపాల్గా, రిజిస్ట్రార్గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కృషి చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఎంపీడీవో విమల అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విద్యావతి ఈసీ రజినీకాంత్, జూనియర్ అసిస్టెంట్ పాతిమ, ఎం సి ఓ ఆసిఫ్ ఖాన్ టెక్నికల్ అసిస్టెంట్ స్వప్న ఈజీఎస్ ఆపరేటర్స్ దర్శన్,ప్రకాష్ గ్రామ కార్యదర్శులు, నాగరాజు భిక్షపతి, అరుణ్ నర్సింగం కరుణ,శ్రావ్య, కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్ అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

– తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి



తొర్రూరు ఆగష్టు 6 (మనం న్యూస్): తెలంగాణ ఆత్మగౌరవానికి పునాది వేసిన మహానేత, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో బలపరిచిన జయశంకర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, రామ సహాయం కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధనకు ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ అని నాయకులు వ్యాఖ్యానించారు.

# తెలంగాణా జాతి అనర్ఘ రత్నం ఆచార్య జయశంకర్ సార్.

– ఎంపీడీఓ రవీంద్రనాథ్,



మహాదేవపూర్. ఆగస్టు 6.(మనం న్యూస్ ): తెలంగాణా జాతి అనర్ఘ రత్నం మంచి ముత్యం ఆచార్య జయశంకర్ సార్ అని మహాదేవపూర్ మండల అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ అన్నారు.మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి గటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ కర్మ యోగి తత్వ జ్ఞాన కాబట్టే తన జీవితంలో చివరి క్షణం వరకు తెలంగాణా కోసమే జీవిస్తూ తెలంగాణా సమాజాన్ని సన్మార్గంలో నడిపించారు కాబట్టి తెలంగాణా రాష్ట్ర సాకారం అయిందని ఎంపీడీఓ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో ప్రసాద్. గ్రామ కార్యదర్శి కల్పన, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యమకారులు గణ నివాళులు.. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణా ఉద్యమకాలరు ఆయన చిత్ర పటానికి పూలమాలము వేసి అంజలి గటించారు. తెలంగాణా జాతి గర్వించే వ్యక్తి జయశంకర్ సార్ అని పలువులు ఉద్యమకారులు అన్నారు. జయశంకర్ కర్మ యోగి తత్వ జ్ఞాని కాబట్టే తన జీవితంలో చివరి క్షణం వరకు తెలంగాణా కోసమే జీవిస్తూ తెలంగాణా సమాజాన్ని సన్మార్గంలో నడిపించాడని అందుకే తెలంగాణా రాష్ట్రం సాకారం అయిందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఉద్యమ కారుల మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, మండల ఆర్గనైజింగ్ అధ్యక్షులు అంకారి ప్రభాకర్, టి యుఫ్ అధికార ప్రతినిధి ఆయుభోద్దీన్, నాయకులు జాడి గట్టయ్య, కోలా అశోక్, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, జనగాం పోచం తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు,ఎంపీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): న్యూ ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య ,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య తో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ని రైల్వే డివిజన్ ఏర్పాటు,కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో నూతన బస్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించాల్సిన స్థలం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కాజీపేట రైల్వే జంక్షన్ అభివృద్ధి చేయాలని కోరారు. కాజీపేట బస్ స్టేషన్ ఏర్పాటు ఆవశ్యకత గురించి మంత్రి కి వివరించారు.ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించారని ప్రజా రవాణా దృష్ట్యా బస్ స్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# పలిమేల మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన.

- త్వరిత గతిన పి హెచ్ సి భవనం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



మహాదేవపూర్ ఆగస్ట్ 6,( మనం న్యూస్ ): మారుమూల పలిమేల మండలంలోభూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా పర్యటించారు.పలిమేల మండలం పంకెన కస్తూరి భా గాంధీ పాఠశాలతో పాటునూతనం గా నిర్మిస్తున్న పి హెచ్ సి ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ పరిశీంచారు. కస్తూరీ భా పాఠశాల లో సమస్యలపై అరా తీశారు. విద్యార్థినిలకు అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న భోజన నాణ్యత లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. పంకెనలో కేజీబీవీ పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూమ్, వంటగది,సైన్స్ ల్యాబ్ లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని నాణ్యత లోపించకుండా చూసుకోవాలని ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిలో ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని సూచించారు.పాఠశాలలో భోజనం సముదాయం కోసం టేబుళ్ళు కావాలని కోరగా అలాగే అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులు ఎమ్మార్పీ భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరు ను పరిశీలించి ఈ ప్రాంతం వెదురు మొక్కల పెంపకానికి అనుకూలం కావడంతో వెదురు మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. మండలంలోని మోడేడులో దట్టమైన అడవిలో పర్యటించి అటవీశాఖ వాచ్ టవర్ అడవుల సంరక్షణ పెంపకానికి తీసుకుంటున్న చర్యలను చూసి వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణకు కాలీగా ఉన్న అటవీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



నర్మెట ఆగస్టు 06 (మనం న్యూస్): మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన శవాంగుల అభిషేక్ ( 20) మనస్థాపనతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం అభిషే క్ పనిచేయకుండా తిరుగుతుండే సరికి తల్లిదండ్రులు హైదరాబాద్ కు వెళ్లి పనిచేయమని మందలించారు. అందుకు అతడు మనస్థాపం చెంది వారి యొక్క వ్యవసాయం బావి వద్ద మంగళవారం పురుగుమందు తాగగా ఎంజీఎం వరంగల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి తండ్రి వివాంగుల కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నైనాల నాగేష్ తెలిపారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి!

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి.రవి,





మరిపెడ, ఆగస్టు 6 (మనం న్యూస్): ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాణ్ణి విజయవంతం చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రవి అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జాతీయ నులిపురుగుల దినోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! నులిపురుగుల నివారణకు మరిపెడ మండలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20862మంది పిల్లలకు ఆల్బెండాజోల్ టాబ్లెట్ ఇవ్వాలన్నారు.నులిపురుగులు ఉన్నా పిల్లల్లో తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. మండల అధికారుల సహకారంతోనే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయడం సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ డి సోమలాల్ నాయక్, మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఐసిటీఎస్ సూపర్వైజర్ ఉష, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది మంగమ్మ హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పల్లె దవాఖాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8నుండి 10 వరకు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రజితోత్సవ మహాసభలు.

- హాజరు కానున్న కానుగంటి రంజిత్ కుమార్.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): ఈ నెల 8,9,10 తేదీల్లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా మహానగరంలో జరిగే స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రజితోత్సవ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతినిధిగా టీఎస్ యూటీ ఎఫ్(తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) జనగామ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ హాజరుకానున్నారు. ఈ రజితోత్సవ మహాసభల్లో "జాతీయ విద్యా విధానం 2020 " పై జరిగే చర్చల్లో పాల్గొంటారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఎస్ టి ఎఫ్ ఐ మహాసభలు జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో జరుగుతాయి. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా విద్యార ంగంలో జరుగుతున్న పరిణామాలను కూలంకషంగా చర్చించి విద్యార ంగానికి ఉపయోగపడే ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడం జరుగు తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో తెలం గాణ రాష్ట్రం నుండి సుమారుగా 37 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. 2018 సంవత్సరం లో ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ నగరంలో జరిగిన ఎస్ టి ఎఫ్ ఐ జాతీయ మహాసభల్లో రంజిత్ కుమార్ పాల్గొన్నారు. కోల్కత్తా నగరంలో జరిగే ఎస్టిఎఫ్ఐ రజితోత్సవ మహాసభలకు హాజరు కావడానికి బుధవారం హైదరాబాదు నుండి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుచంద్రశేఖర్ రావు, ఎం. వెంకటేష్ లు రంజిత్ కుమార్ కు అభినందనలు తెలిపారు. పి చంద్ర శేఖర్ రావు ,మదూరి వెంకటేష్ (TS UTF జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి).

# జయశంకర్ సర్ జీవితం తెలంగాణకే అంకితం

- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా బతికిన మహనీయుడు జయశంకర్ సర్ అన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సిద్ధాంతకర్త జయశంకర్ సర్ అని తెలిపారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా తెలంగాణది అని నమ్మి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు జయశంకర్ సర్ అన్నారు.తెలంగాణ సమాజాన్ని ఉద్యమ బాటలో నడిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ , కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి , కార్పొరేటర్లు చెన్నం మధు, సంకు నర్సింగ రావు, నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయీముద్దీన్, జానకిరాములు, వినీల్ రావు, దేవమ్మ, తస్లీమా, ఇస్మాయిల్, ఖలీల్, రమేష్, మహమూద్, విజయ్ రెడ్డి, రామ్ చందర్, శేఖర్, రాజేందర్, శరత్, రాకేష్ యాదవ్, రాజ్ కుమార్, మనోజ్, శ్రీకాంత్, రాజు, శ్యామ్ రెడ్డి, ప్రభాకర్, అనిల్, సలాం అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులమహాధర్నాను విజయవంతం చేయాలి!

**- జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. శ్రీధర్,**

మరిపెడ, ఆగస్టు 06(మనం న్యూస్): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తలపెట్టిన ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయాలని, ఇచ్చిన హామీల మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లమూడి. శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనకై తలపెట్టిన సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాకు కులాలకు, మతాలకు, సంఘాలకు, అతీతంగా అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు




అవుతాయని చెప్పారు. డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర. రమేష్ రెడ్డి,లింగాల. మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్. అర్జున్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని. రాంమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,మండల బాధ్యులు శ్రీను,లెనిన్,శ్రీధర్,భరత్,సురేష్,కేదారి, రవి,జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# చలో సింహ గర్జన సభను విజయవంతం చేయండి.

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు.**



మహదేవపూర్ ఆగస్టు 6, ( మనం న్యూస్ ): ఈనెల 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనుబంధ వికలాంగుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న హైదరాబాదులో నిర్వహించే వికలాంగుల సింహం గర్జన సభకు మండలంలోని వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వికలాంగులకు 6000, వితంతు,వృద్ధాప్య, ఒంటరి మహిళ, చేనేత, బీడీ కార్మికులకు, గౌడ్లకు 4000 రూపాయలు ఇచ్చిన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ ఆధ్వర్యంలో బహిరంగ సభకు హాజరుకావాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కొమురక్క, టౌన్ అధ్యక్షుడు ముస్తాక్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవితేజ, సదానందం, సుశాంత్ తోపాటు పలువురు వికలాంగులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన..

- **నూతన విలిన గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహణ..**
- **పురపాలక సంఘం కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు..**
- **పూలమాలవేసి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ సుష్మ**

పరకాల ఆగస్టు 6 మనం న్యూస్: పరకాల పురపాలక సంఘం పరిధి పలు వార్డులలో తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమాలు మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వలన వచ్చే ప్రయోజనాల గురించి మహిళలకు వివరించారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం మహిళల ఒక బాధ్యత అని. . ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సుష్మ తెలియజేశారు అనంతరం పురపాలక సంఘం లో విలీనమైన సీతారాంపురం రాజీపేట గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరిగింది. అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ సుష్మ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జవాన్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జరిపిన బేతంచర్ల ఉపాధ్యాయులు



గూడూర్ ఆగస్టు 6 (మనం న్యూస్): గూడూరు మండలంలోని బేతంచెర్ల పాఠశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని నిర్వహించారు. అనంతరము పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రము సాధించుటకు ముఖ్య పాత్ర పోషించినారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాయబోయిన వెంకన్న మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కారు లారీ ఢీకొని ఒకరు మృతి



గూడూర్ ఆగస్టు 6 (మనం న్యూస్): గూడూరు మండలం లోని భూపతి పేట గ్రామ శివారు జాతీయ రోడ్డు 365 పై ఈరోజు ఉదయము కారు లారీ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో కారును నడుపుతున్న బూర అశోక్ గౌడ్ మృతి చెందాడు. మృతి చెందిన బూర అశోక్ గౌడ్ నర్సంపేట లో ఐరన్ అండ్ హార్డ్వేర్ షాపు నిర్వహిస్తున్నందున నర్సంపేట వ్యాపారస్తులు దిగ్భ్రాంతి చెందినారు.

# మల్లమ్మ మృతదేహమునకు నివాళులు అర్పించిన ఐజేయు నాయకులు

గూడూర్ ఆగస్టు 6 (మనం న్యూస్): గూడూరు మండలంలోని జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షుడు కోరే పాపయ్య తల్లి యగు మల్లమ్మ ఈరోజు మరణించగా విషయం తెలుసుకున్న టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరు శ్రీనివాస్ కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు సత్యనారాయణ శ్రీనివాస్ గూడూరు మండల అధ్యక్షుడు ఏకాంబరం కోశాధికారి కరుణాకర్ రెడ్డి వీరస్వామి యాదగిరి వెంకటేష్ యాకూబ్ అలీ సురేష్ మహేందర్ రెడ్డి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆహ్వాన కమిటీ కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్ మల్లమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి అంతరము పాపయ్యను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



మనోధైర్యాన్ని చెప్పినారు.

## కాళేశ్వరం ఆలయంలో అవినీతి అక్రమాలు. - బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్



మహాదేవపూర్ ఆగస్టు 6, ( మనం న్యూస్): పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో అవినీతి ఆక్రమాలు చోటు చేసుకుంటున్నాయని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. గత కొద్ది సంవత్సరాలు గా ఆలయంలో పనిచేస్తున్న ఓ ఉన్నత ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో తన చేతివాటం ప్రదర్శిస్తూ ఆలయ సొమ్మును స్వాహాచేస్తున్నాడని ఆయున తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్ల నిధులు మంజూరు చేయగా వాటికి సంబంధించిన పనులలో భారీగా సొమ్ములు పర్సంటేజ్ రూపంలో తీసుకొని ఆలయ అధికారితో పంచుకున్నట్లు ప్రకటనలో ఆయన వివరించారు. ఆలయ అర్చకుల నియామకాల్లో, ఆలయానికి సంబంధించిన టెండర్లలో భారీగా అవకతవకలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులలో సీనియర్ లకు కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఏ విధంగా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. ఆలయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఆ ఉద్యోగిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆలయం ముందు మహ ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## అట్టహాసంగా ముగిసిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలు.. - రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షుడు బైరబోయిన కైలాస్ యాదవ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): తెలంగాణ జూడో సంఘం సహకారంతో వరంగల్ జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలు బుధవారం ముగిసాయని రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షుడు బైరబోయిన కైలాస్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కు చెందిన జాతీయ స్థాయి జూడో క్రీడాకారుడు ప్రముఖ వ్యాపారవేత్త న్యాయవాది శ్యామ్ అగర్వాల్ హాజరై గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు,మెడల్స్ ట్రోఫీలు అందజేశారు. ఈ జూడో పోటీల్లో 33 జిల్లాల నుండి 480 మంది క్రీడాకారులు సబ్ జూనియర్ క్యాడేట్ విభాగంలో పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్,12వ డివిజన్ కార్పొరేటర్ కావేటి కవిత రాజుయాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.అజీజ్, కోశాధికారి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరాజు కోశాధికారి సతీష్,జూడో సంఘం ప్రతినిధులు సంతోష్,వీరస్వామి, నిశాంత్,సాయిరాం, నాగరాజు,కిరణ్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు అధికారులు అంకిత భావంతో పనిచేయాలి.

- విద్యా శాఖ అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్.



జనగామ ప్రతినిధి, ఆగష్టు 6(మనం న్యూస్): కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాసంస్థల పనితీరును వయోజన విద్యాశాఖ సంచాలకులు ఉషారాణి తో కలిసి విద్యాశాఖ జిల్లాఅధికారులతో, మండల విద్యాధికారులతో కలిసి అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండల విద్యాధికారులు విద్యాసంస్థలన్నింటిని పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. వారి పరిధిలోనిపాఠశాలలు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాఠశాలలు పర్యవేక్షించి, సంబంధిత సమాచారాన్ని జిల్లా కార్యాలయానికి తెలియజేయాలని అన్నారు. ఏవిధమైన సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించుకోవడం ద్వారా విద్యార్థులకు వసతుల కల్పనతో ఉత్తమ ఫలితాలు రాబట్టు వచ్చునన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందరికి చేరినది లేనిది అడిగి తెలుసుకున్నారు, వాటి స్థితి ని గురించి నివేదిక అందజేయాలన్నారు. పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు ,మరుగుదొడ్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఏ సమస్యలున్నా ఆలస్యం చేయకుండా తెలియపర్చాలి అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు మార్గ నిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యాసంస్థల ను మరింత మెరుగుపరుచుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య పెరగాలే కానీ తగ్గరాదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భోజనం కొరకు మెనూలో మార్పు చేపట్టినందున అందుకు అనుగుణంగా మెనూ పాటిస్తున్నారా లేదా ప్రత్యక్షంగా అధికారులు భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. ఏ. ఎక్స ఎల్ ప్రవేశపెట్టిన ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటర్నెట్ కనెక్షన్ తప్పక ఉండి తీరాలన్నారు. విద్యా సంస్థల పనితీరుపై ప్రతిరోజు కేవలం వాట్సాప్ లో ఫోటోల రూపంలోనే కాకుండా పరిశుభ్రతను తెలియజేస్తూ చేపట్టిన కార్యక్రమాల వివరాలు తెలియజేయాలన్నారు. జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీల్లో ప్రతి విద్యార్థి పాల్గొనేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ సత్యమూర్తి, ఆర్థిక, ఖాతాల విభాగాధికారులు భోజన్న, రాజు, బాలికల పరిరక్షణ అధికారి గౌసియా బేగం మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రి కి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ప్రసాద్ పథకం కింద వరంగల్ ఆలయాల పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హామీ,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి నీ కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద భడుతుందని తెలియజేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళి

**– ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్**



పర్వతగిరి/ హన్మకొండ ఆగస్టు 6 (మనం న్యూస్): తెలంగాణ ఆత్మగౌరవానికి పునాది వేసిన మహానేత, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకుని హన్మకొండ జిల్లా ఎక్కశిలా పార్క్ లోబుధవారం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో బలపరిచిన జయశంకర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోనందగిరి రజినీకాంత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కార్యదర్శి జయ ఉమ్మడి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ ఓడపల్లి శ్యామ్ కృష్ణ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుముల రమేష్ ఉమ్మడి జిల్లా మీడియా ఇంచార్జ్ కందగట్ల మోహన్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి చల్ల వెంకటేశ్వర్లు వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క పెద్ద ఎత్తున హాజరై జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ సాధనకు ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ అని నాయకులు వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై కేసీఆర్ ను బదనాం చేస్తున్నారు.

- **కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని చెప్పిన కడియం నోరు మెదపరేందుకు**
- **కడియం కు సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలి**
- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య**



వేలేరు ఆగస్టు 06,మనం న్యూస్: సీఎం రేవంత్ రేడ్డికి అనుకూలంగానే జస్టిస్ ఘోష్ కమీషన్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నివేధిక అందించిందని స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై కేసీఆర్ ను బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం వేలేరు మండలంలోని మద్దేలగూడేం, పీచర, శాలపల్లి, గొల్లకిష్టంపల్లి, వేలేరులో ఊరురా సంక్షేమ ఫలాలు– ఇంటిఇంటికి కేసీఆర్ పథకాలు అనే కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేలేరు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. ఓట్ల కోసమే సీఎం రేవంత్ రెడ్డి పథకాలను అందిస్తున్నారని, రేవంత్ రెడ్డి వి డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు క్లియర్ గా ప్రజెంటేషన్ ఇచ్చారన్నారు. అసెంబ్లీ సభలో మీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టి మీ దుమ్ము దూలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానసపుత్రిక, వరప్రదాయని అని చెప్పిన కడియం శ్రీహరి ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. కడియం శ్రీహరికి చిత్తశుద్ధి ఉంటే అనాడు కాళేశ్వరంపై ఏం మాట్లాడావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ టికెట్ పై గెలిచి కాంగ్రెస్ కి వెళ్లిన కడియం శ్రీహరి ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం మానుకోవాలని హితవు పలికారు. తనపై ఎమ్మెల్యే కడియం తన అనచరులతో విమర్శలు చేయించడం కాదని, కడియంకు సిగ్గు శరం ఉంటే తనతో ప్రజాక్షేత్రంలోకి రావాలని సవాల్ విసిరారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి భూపతిరాజ్, మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ఎంపీపీ సంపత్, మాజీ మండలాధ్యక్షుడు నర్సింహరావు, సీనియర్ నాయకులు మల్కిరెడ్డి రాజేశ్వర్రెడ్డి, గ్రామ కన్వీనర్ –సూత్రపు సంపత్, కొయ్యడ మహేందర్, గొవింద సురేశ్, ఇట్టబోయిన సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు దేశానికి ఆదర్శం.

**- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



పాలకుర్తి ఆగస్టు 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా దేశానికే ఆదర్శంగా ఉంటాయని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి గ్రామంలో కొలువై ఉన్న దండెమ్మ తల్లి కి ఆ గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగ మహెూత్సవంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలాంటి పండుగలను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవడం తెలంగాణ ప్రజలకు సాధ్యమని తెలిపారు. మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇలాంటి పండుగలను ముందు తరాలకు కూడా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు కగిరగాని కుమార్ స్వామి, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, గద్దేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు భూమండల దండయ్య, నాయకులు అందే యాకయ్య, గోనె మహేందర్ రెడ్డి, మేడారం సుధాకర్, మాజీ ఎంపిటిసి మంద వీరలక్ష్మి సోమయ్య,జలగం సోమనర్సయ్య, జలగం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ" ధ్వనితో భారీ మహా ధర్నా!



హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): ఢిల్లీ జంతర్ మంతర్‌లో "వన్ వాయిస్ వన్ విజన్ యునైటెడ్ బీసీ" ధ్వనితో భారీ మహా ధర్నా! టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గా తెలంగాణ టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో,సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానంతో నిర్వహించిన ఈ మహా ధర్నాకు, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిల్లా శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ ,పొన్నం ప్రభాకర్, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి దీక్షకు మహెూన్నత మద్దతు ప్రకటించారు. కందుకూరి రజినీకాంత్ టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ పాల్గొన్నారని వారు తెలిపారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి.

**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



తొర్రూరు ఆగస్టు 6 (మనం న్యూస్): జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాం సుందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని అన్నారు. తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి అనునిత్యం అండగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ గారు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది. దీనికి తెలంగాణవాదులందరూ కంకణబద్ధులై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ కట్ట స్వామి వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి ఆగస్టు 6 (మనం న్యూస్): మండలంలోని దర్దెపల్లి గ్రామంలో నిర్వహి ంచిన దండమ్మ తల్లి బోనాల పండుగ మహెూ త్సవాలు బుధవారం నిర్వహి ంచగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనమెత్తి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఇలాంటి పండుగలను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవడం తెలంగాణ ప్రజలకు సాధ్యమని తెలిపారు. మన సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇలాంటి పండుగలను ముందు తరాలకు కూడా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరు నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య తదితలు ఉన్నారు.

# గంజాయి సరఫరా చేసే ముఠా అరెస్ట్

**- పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి**



పాలకుర్తి ఆగస్టు 6 (మనం న్యూస్): గంజాయిని సరఫరా చేసే ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పాలకుర్తి సీఐ వంగాల జానకిరామ్ రెడ్డి తెలిపారు. బుధవారం సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్ ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ శబరి నాథ్, గోవిందా శ్రీనాథ్, సముద్రాల గ్రామానికి చెందిన గుండె నవీన్, పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ ప్రవీణ్, గుండమల్ల సంపత్, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన చిటూరి శ్యామ్, పాలకుర్తి గ్రామానికి చెందిన బండారి అఖిల్ గ్రూపుగా ఏర్పడి గంజాయిని కొనుగోలు చేసి చదువుకునే విద్యార్థులకు, యువతకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈనెలపోన పాలకుర్తిఫోవారులో గల కూసిగుట్ట సమీపంలో గంజాయి ముఠా ఉందన్న సమాచారంతో పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి సమావేశమైన గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వీరంతా ఉ ప్పుగా ఏర్పడి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ డబ్బులు సంపాదించాలని దుర్బుద్ధితో గంజాయి వ్యాపారానికి పాల్పడ్డారని తెలిపారు. యువత మత్తుకు బానిసలుగా అయ్యేందుకు ముఠా గంజాయి సరఫరా చేస్తుందని అన్నారు. గంజాయి సరఫరా చేస్తున్న ముఠా నుండి కిలో 300 గ్రాముల ఎండు గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్ఫోన్లను సీజ్ చేశాను తెలిపారు. గంజాయి కి ఎవరు బానిస కాకూడదని సూచించారు. యువత, విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని తెలిపారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై పవన్ కుమార్ తో పాటు సిబ్బంది రాజకుమార్, రమేష్, రవి, యాకయ్య ప్రశాంత్ లను అభినందించారు. యువత సన్మార్గంలో పయనించేందుకు మంచి భవిష్యత్తును పెంచుకోవాలని సూచించారు. గంజాయిని కొనుగోలు చేసిన, విక్రయించిన సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# తల్లిపాలు అమృతం. బిడ్డకవే ఆరోగ్య కవచం.



డోర్నకల్ ఆగస్టు 06 ( మనం న్యూస్): ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా డోర్నకల్ మండల గొల్ల చర్ల సెక్టార్ పకీరతండా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం సిడిపిఓ లక్ష్మీ, ఆదేశాల మేరకు అంగన్వాడి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వెంకటరమణ, మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు తాగించాలని ఒక టీకా లాగా పనిచేస్తాయని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని అన్నారు. ఏడు నెలల నుండి అనుబంధ హారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. తల్లులు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు మేధోశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతాయని, ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.బిడ్డకు భవిష్యత్తులో రక్తపోటు, మధుమేహం , ఉబకాయం లాంటి జబ్బులు రాకుండా నిరోదిటీస్తాయని వారు అన్నారు. ఈ సందర్భంగా తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రజిత, పద్మ, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, తల్లులు గర్భనిలు, బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు పే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు సైనికుల పని చేయాలి

- **నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాదే**
- **మాజీ మంత్రి దయాకర్ రావు**
- **వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 100 మంది బిఆర్ఎస్ పార్టీ లో చేరిక**



పాలకుర్తి ఆగస్టు 6 (మనం న్యూస్): రాబోయే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టితో కలిసి పని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల సోమేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేశాననిఅన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుపేదలైన అర్హులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గ్రామ గ్రామాన ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. గులాబీ సైనికులు ప్రలోభాలకు తలొగ్గకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి బాధ్యతతో సైనికులుగా పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, వల్మిడి గ్రామ తాజా మాజీ ఎంపిటిసి తాళ్ల సోమనారాయణ, ముత్తారం గ్రామం నుండి బొమ్మ గాని సమ్మయ్య ,మూఢవత్ భాషా, మూడవ సంతోష్, ధారావత్ దేవ్లి, కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు, భూక్యా లక్కు, కునుసోత్ మహేందర్, గ్యార సారంగం, కోతులబాధ గ్రామం నుండి పి ఎ సి ఎస్ డైరెక్టర్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఏనుగు అంజిరెడ్డి, గుడికుంట తండా నుండి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ బాలాజీ, ధనోత్ యాకు, బానోత్ బిక్కోజి,బానోత్ హరిచందర్, భూక్య శ్రీను, బానోత్ బాలోజీ, ధరావత్ రాజన్, ఆటో యూనియన్ అధ్యక్షులు గిరగాని రవి తోపాటు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి దయాకర్ రావు గులాబి కండువాగప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సహకార బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కార్పోతుల వేణు గౌడ్, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల పార్టీ నాయకులు జరుపుల బాలు నాయక్, బానోతు మహేందర్ నాయక్, పబ్బతి వెంకట్ రెడ్డి, ధారావత్ యాకుబ్ నాయక్, కడుదుల కరుణాకర్ రెడ్డి, కత్తి సైదులు, కడారి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం ఆచార్య జయశంకర్

**-మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధాఅర్జున్ రెడ్డి.**

- **ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా పూల మాలతో నివాళులు అర్పించిన సుధా అర్జున్ రెడ్డి**
- **యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలన్న మహనీయులు ప్రొ. జయశంకర్**



మహబూబాబాద్ ఆగస్టు 06(మనం న్యూస్): మా వనరులు మాకు ఉన్నాయి, మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి చెప్పి "యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలని చెప్పిన మహనీయులు ప్రొ. జయశంకర్ అని మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ సుధాఅర్జున్ రెడ్డి అన్నారు.ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మహర్షి విద్యాలయం లో రస్పాండెంట్ సుధాఅర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుధాఅర్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్రపోషించి,నీళ్లు-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ అనే నినాదం తో తెలంగాణ భావాజాల వ్యాప్తి చేసి.తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి గా జీవించారన్నారు. కార్యక్రమం లో మహర్షి విద్యాలయం లో కరస్పాండెంట్ సుధాఅర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన కు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి. – హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, (మనం న్యూస్): ఈ నెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయడంపై జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశంలో నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లావ్యాప్తంగా ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు , ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత ,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపించిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని ,బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ,పాఠశాల, కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త ,ఆశా కార్యకర్త,ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని , రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరంలోపు (2,35,000) పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు




రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. మండల స్థాయి సమావేశంలో సంబంధిత విభాగాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ఇన్చార్జిలను భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చేతుల శుభ్రత, మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆ పై 19 సంవత్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు..భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను, యాక్షన్ ప్లాన్ ,మందులు , ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి, గణేష్ ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ,జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళా, జిల్లా పంచాయత్ అధికారి లక్ష్మి రమాకాంత్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి గౌస్ హైదర్, పీడియాట్రిక్ అసోసియేషన్ నుండి డాక్టర్ నవీన్, డెమో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాలు ప్రతీక. – టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 6 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలో బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా బోనం ఎత్తారు. పట్టణంలోని కురగాల మార్కెట్ సెంటర్ నుండి అభిమానులు ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై సారీ (ఊరేగింపు) చేస్తూ, మహిళలతో కలిసి ర్యాలీగా వెళ్లి ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, అమ్మవారికి బోనం సమర్పించడం అనేది మన ఆధ్యాత్మికత, భక్తి భావనకు అద్దం పడుతుందని, ప్రజల సుఖసంతోషాల కోసం, గ్రామాలలో శాంతి, ఐక్యత నెలకొలిపేందుకు అమ్మవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు.. మహిళలతో కలిసి సంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో గర్వకారణమన్నారు. కాంగ్రెస్



పాలనలోనే బోనాల పండుగకు మంచి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాబు రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనువ సురేందర్ రెడ్డి, ధరావత్ రాజేష్ నాయక్, ధరావత్ సోమన్న, జలకం శ్రీనివాస్,దొంగరి శంకర్, ముద్దసాని సురేష్,కుషాల్, రాజేష్ యాదవ్, నడిగడ్డ శ్రీనివాస్, పంజా కల్పన, వెలుగు మహేశ్వరి, అనిత, భారత్, రాణి తదితరులుపాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు అడ్డగా కాళేశ్వర దేవస్థానం. – బీజేపీ మండల ప్రధానకార్యదర్శి కిషన్



కాళేశ్వరం, ఆగస్టు 6 (మనం న్యూస్): పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర దేవ- స్థానం అవినీతిపరులకు అడ్డాగా మారిందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ అన్నారు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఆలయంలో తిష్ట వేసిన ఓ ఉన్నత ఉద్యోగి ఆలయ పరిపాలన వ్యవహారాల్లో చేతివాటం ప్రదర్శిస్తు ఆలయ సొమ్ము స్వాహా చేస్తున్నాడని అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన సరస్వతి పుష్కరాలకు ప్రభుత్వం రూపాయల 35 కోట్ల నిధులను మంజూరు చేయగా వాటికి సంబంధించిన పనులలో భారీగా సొమ్ములు పర్సంటేజ్ రూపంలో తీసుకొని ఆలయ అధికారితో పంచుకున్నారని ఆరోపించారు . ఆలయంలో ఇటీవల జరిగిన అర్చక నియామకాల్లో సంబంధిత అభ్యర్థుల నుండి ఉద్యోగాల పేరిట భారీగా డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ఆలయానికి సంబంధించిన టెండర్లలో కూడా భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని అన్నారు. టెండర్లలో అన్ని బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా ఆలయ ప్రాంగణంలో హొటల్ ల నిర్వహణకు టెండర్లు నిర్వహించకపోవడం ఏంటని ప్రశ్నించారు. టెండర్లు నిర్వహించకుండానే అక్రమ మార్గంలో ఆలయ అధికారులు రెన్యువల్ చేస్తున్నారన్నారు. ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులలో సీనియర్లను కాదని జూనియర్లకు ప్రమోషన్లు ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఆలయ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ఈ ఉద్యోగి పై దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, కోరారు లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆలయం కార్యాలయం వద్దా మహాధర్న చేపడుతామని హెచ్చరించారు.

# అంగరంగ వైభవంగా పోతరాజుల విన్యాసాలు

- పోతరాజు నృత్యాలతో స్థానికుల్లో ఉత్సాహం..
- అంగరంగ వైభవం గా ముత్యాలమ్మ బోనాలు చెల్లింపు
- సుంకనపెల్లి రాకేష్ చొరువ తో పోతరాజు విన్యాసాలు ఏర్పాటు
- రాకేష్ బృందాన్ని అభినందించిన స్థానికులు



ఇనుగుర్తి ఆగస్టు 6(మనం న్యూస్ ): అంగరంగ వైభవంగా పోతరాజుల విన్యాసాలు నడుమ ముత్యాలమ్మ బోనాలు చెల్లింపు ఇనుగుర్తి లో ఘనంగా జరిగాయి. ఇనుగుర్తి గ్రామానికి చెందిన సుంకనపెల్లి రాకేష్ చొరువ తో పోతరాజు విన్యాసాలు అద్భుతం గా నిర్వహించి స్థానికుల్లో ఉత్సాహం నింపారు. డప్పుల చప్పుళ్లతో, డి జె సౌండ్ లతో ఆనందంగా గడిపారు. పోతరాజు విన్యాసాలు అంటే బోనాల పండుగలో పోతరాజు చేసే నృత్యాలు మరియు విన్యాసాలు. పోతరాజులు నృత్యం చేస్తూ, కొరడాలు ఊపుతూ, పసుపు, కుంకుమలతో అలంకరించుకుని కనిపిస్తారు. ఇది పండుగకు ఉత్సాహాన్ని, శక్తిని తెస్తుందని నమ్ముతారు. కార్యక్రమం లో యువకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కలసి కృషి చేద్దాం.

## – ఎస్ ఐ రాజ్ కుమార్

**- నూతన ఎస్ఐ మరియు ఎంపిడిఓలను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ ఐజేయూ మండల కార్యవర్గం.**







కొత్తగూడ ఆగస్టు 06 (మనం న్యూస్): ప్రజల సమస్యలను వెలికితీసి వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే మేము కలిసి పనిచేద్దాం అని మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అని కొత్తగూడ ఎస్ఐ రాజు కుమార్,ఎంపిడిఓ రోజా రాణి అన్నారు,నూతనంగా కొత్తగూడ ఎస్ .ఐ గా, ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన రాజు కుమార్,రోజారాణిలను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు షైక్ సల్మాన్ పాషా ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధికారులను శాలువతో మరియు పూల మొక్క బహుకరించిన అనంతరం నూతన ఎస్ .ఐ ,ఎంపిడిఓ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాల పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షులు షైక్ సల్మాన్ పాషాతో పాటు జిల్లా నాయకులు శెట్టి పరుశురాం,ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,దేసు వేంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలాదారులు బొజ్జ సునీల్,చాపల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు కుమార్,శ్రీహరి,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.